GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్

విలేకరులు కావలెను.
డిజిటల్ మీడియాలో అగ్రగ్రామిగా ఉన్న స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి, జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జీలు, విలేకరులు కావలెను.
Regd. No. 100/20
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత
కొత్తవారికి అవకాశం ఉంటుంది.
ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి
8500515365, 7382990365, 8919710365

సంపుటి : 6 | సంచిక : 239 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం 16-04-2024 | పేజీలు : 3

## రికార్డు దిశగా ఈసీ
# రూ.4650 కోట్ల రికవరీలు..
## రోజుకు రూ.100 కోట్లు స్వాధీనం




### గత సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం రూ.3,475 కోట్లు

**టి మీడియా, ఏప్రిల్ 15, ఢిల్లీ :**
ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం కోసం రాజకీయ పార్టీలు అనేక రకాలుగా ప్రయత్నిస్తుంటాయి. వాటిని అడ్డుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కూడా అదే స్థాయిలో ప్రయత్నాలు సాగిస్తూ ఉంటుంది. ఓటర్లకు నేరుగా నగదు పంపిణీ నుంచి మొదలుపెట్టి మద్యం, మాదక ద్రవ్యాలు, బంగారం, వెండి వంటి విలువైన లోహాలు, ఖరీదైన బహుమతుల రూపంలో ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉంటుంది. దీన్ని అరికట్టేందుకు ఈసీ ప్రతి రాష్ట్రంలో జనరల్ అబ్జర్వర్లతో పాటు పోలీస్ అబ్జర్వర్లను పెట్టి, ప్రభుత్వ యంత్రాంగంతో ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రతిరోజూ దేశంలో అనేక ప్రాంతాల్లో పెద్ద మొత్తంలో నగదు, మద్యం, మాదక ద్రవ్యాల రూపంలో రికవరీ జరుగుతోంది. మార్చి 1 నుంచి ఇప్పటి వరకు లెక్కేస్తే మొత్తం రూ. 4,650 కోట్ల విలువైన రికవరీ చేసినట్టు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. అంటే సగటున రోజుకు రూ. 100 కోట్ల మేర రికవరీ జరుగుతోంది. పార్లమెంట్‌కు జరిగిన మొట్టమొదటి ఎన్నికల నుంచి ఇప్పటి వరకు జరిగిన అన్ని అన్నికల్లో ఇది అత్యధిక మొత్తంగా రికార్డుల్లోకి ఎక్కింది. ఇందులో నగదు రూపంలో రూ. 395.39 కోట్లు స్వాధీనం చేసుకోగా, బంగారం %-% ఇతర విలువైన లోహాల రూపంలో రూ. 562.10 కోట్లు రికవరీ చేసినట్టు ఈసీ వెల్లడించింది. అలాగే మద్యం రూపంలో రూ. 489.31 కోట్లు విలువచేసే 3.58 కోట్ల లీటర్లు స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించింది. గంజాయి నుంచి మొదలుపెట్టి కొకైన్ వరకు వివిధ రూపాల్లో ఉన్న మాదకద్రవ్యాలను కూడా ఈసీ అధికారులు భారీ మొత్తంలో స్వాధీనం చేసుకున్నారు. మొత్తం జరిగిన రికవరీల్లో రూ. 2,068.85 కోట్లు విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. అంటే.. రికవరీల్లో సింహభాగం (45% ) వాటా మాదకద్రవ్యాలదే అని అర్థమవుతోంది. ఇక టీవీలు, ఫ్రిడ్జిలు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ గృహోపకరణాలు, బహుమతుల రూపంలో రూ. 1,142.49 కోట్ల మేర స్వాధీనం చేసుకున్నామని వివరించింది. గత సార్వత్రిక ఎన్నికల్లో (2019) మొత్తం కలిపి ఈసీ స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ రూ. 3,475 కాగా, ఆ రికార్డును ఈసీ ఇప్పటికే అధిగమించి దూసుకెళ్తోంది. జూన్ 1తో ముగియనున్న 7 విడతల ఎన్నికల నాటికి ఈసీ ఇంకా ఎంత మొత్తంలో రికవరీ చేసుకుంటుంది అన్నది ఊహకే అందడం లేదు. సమగ్ర ప్రణాళిక, సంయుక్త కార్యాచరణ, దర్యాప్తు సంస్థలు, భద్రతా బలగాల మధ్య సమన్వయంతో పాటు పౌరుల సహకారంతోనే ఇంత పెద్ద మొత్తంలో స్వాధీనం చేసుకోగల్గుతున్నామని ఈసీ ఒక ప్రకటనలో పేర్కొంది.

### నిర్లక్ష్యం ప్రదర్శిస్తే వేటే..

ఎన్నికలను డబ్బుతో ప్రభావితం చేయడం ద్వారా పోటీలో ఉన్న అభ్యర్థులకు సమాన అవకాశాలు లేకుండా పోతాయని ఈసీ ఆందోళన వ్యక్తం చేసింది. అభ్యర్థులకు లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ ఉండేలా చూడడం కోసం ఈసీ అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటోందని భరోసా ఇచ్చింది. ఎన్నికల అవకతవకలపై గతంలో ఎదురైన అనుభవాలు, ఇప్పుడు అనుసరిస్తున్న ఆధునిక విధానాలను అధ్యయనం చేసి తాము చర్యలు తీసుకుంటున్నామని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. ఫేజ్-1 ఎన్నికల కోసం నియమించిన కేంద్ర పరిశీలకులతో కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ కమిషనర్, మరో ఇద్దరు కమిషనర్లు నిర్వహించిన సమీక్షా సమావేశంలో అనేకాంశాలపై లోతుగా చర్చించారు. ప్రలోభాలకు ఆస్కారం లేకుండా ఎన్నికలు నిర్వహించడానికే తాము అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని, ఈ క్రమంలో కఠినంగా తనిఖీలు జరుగుతున్నాయని వెల్లడించారు. విధినిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తున్న ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు సహా ఎన్నికల అధికారులపై చర్యలు తీసుకోడానికి ఈసీ ఏమాత్రం వెనుకాడడం లేదు. తమిళనాడులోని నీలగిరి ప్రాంతంలో ఓ ప్రముఖ నేత కాన్వాయ్‌ను తనిఖీ చేసే విషయంలో అలసత్వం ప్రదర్శించినందుకు ఫ్లైయింగ్ స్క్వాడ్‌పై ఈసీ వేటు వేసింది. ఒక రాష్ట్రంలో సీఎం కాన్వాయ్, మరో రాష్ట్రంలో డిప్యూటీ సీఎం కాన్వాయ్‌ను తనిఖీ చేయకుండా వదిలేసిన అధికారులపై కూడా చర్యలు తీసుకున్నట్టు పేర్కొంది. అంతేకాదు, ఎన్నికల ప్రచారంలో రాజకీయ నాయకులకు సహకరించిన అధికారులపై కూడా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపింది. అలా ఇప్పటి వరకు 106 మంది ప్రభుత్వ ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు వేసినట్టు వెల్లడించింది.

### కీలకంగా మారిన సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్.

కేంద్ర ఎన్నికల సంఘం రూపొందించిన ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ దేశవ్యాప్తంగా తనిఖీలు, రికవరీల్లో కీలక పాత్ర పోషిస్తోంది. తద్వారా సమన్వయంతో ఎన్నికల అధికారులు, బృందాలు పనిచేయగల్గుతున్నాయి. ఈ సిస్టం పరిధిలో 6,398 వేర్వేరు విభాగాలకు చెందిన జిల్లా నోడల్ అధికారులు, 734 మంది రాష్ట్ర నోడల్ అధికారులు, 59,000 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు ఉన్నాయి. ఈ సిస్టమ్‌ను ఉపయోగించడంపై నోడల్ ఆఫీసర్లకు ముందస్తుగా ఈసీ శిక్షణ ఇచ్చింది. దీన్ని 2023 నుంచే అమల్లోకి తీసుకురాగా.. ఆ ఏడాది జరిగిన వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో రూ. 2014.26 కోట్ల మేర సొమ్ము, మద్యం తదితరాలను స్వాధీనం చేసుకోగలిగింది. ఈ క్రమంలో నగదు, బంగారం వంటి విలువైన లోహాల అక్రమ రవాణాపై కేంద్ర దర్యాప్తు బృందాలు ఇన్‌కం ట్యాక్స్ , రాష్ట్ర పోలీసులు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా , ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ , పోస్టల్ శాఖ, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ వంటి సంస్థలు పనిచేస్తుండగా, మద్యం అక్రమ రవాణాపై రాష్ట్ర పోలీసులు, ఆయా రాష్ట్రాల ఎక్సైజ్ విభాగం అధికారులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ వంటి సంస్థలు పనిచేస్తున్నాయి. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు రాష్ట్ర పోలీసులతో పాటు నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో , డైరక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ వంటి సంస్థలు పనిచేస్తున్నాయి. ఇలా అనేక దర్యాప్తు సంస్థలు, భద్రతా బలగాలను ఎన్నికల విధుల్లో వినియోగిస్తూ ఓటర్లను ప్రభావితం చేసే ఏ అంశాన్నీ వదిలిపెట్టకుండా కఠినంగా నిఘా అమలు చేస్తున్నట్టు ఈసీ వెల్లడించింది. ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందు నుంచీ ఈ రికవరీలు జరుగుతుండగా.. ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో రూ. 12,000 కోట్లు విలువైన నగదు, మద్యం, మాదక ద్రవ్యాలు, బంగారం, బహుమతులను స్వాధీనం చేసుకున్నట్టు ఈసీ తెలిపింది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన మొబైల్ యాప్ సీ-విజిల్ ఇందులో కీలకపాత్ర పోషించింది. ప్రజల భాగస్వామ్యంతో 3,262 ఫిర్యాదులతో నగదు, మద్యం, ఉచిత బహుమతులను స్వాధీనం చేసుకున్నట్టు ఈసీ వివరించింది.


### రికవరీల్లో రాజస్థాన్, గుజరాత్ టాప్..

దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు వివిధ రూపాల్లో ఈసీ స్వాధీనం చేసుకున్న మొత్తం రూ. 4,658 కోట్లలో అత్యధికంగా రాజస్థాన్ నుంచి రూ. 778.52 కోట్లు స్వాధీనం చేసుకోగా, ఆ తర్వాతి స్థానంలో రూ. 605 కోట్లతో గుజరాత్ ద్వితీయ స్థానంలో నిలిచింది. తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ నుంచి రూ. 121.84 కోట్ల మేర రికవరీ చేసుకోగా, ఆంధ్రప్రదేశ్ నుంచి రూ. 125.97 కోట్లు స్వాధీనం చేసుకున్నట్టు ఈసీ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఎన్నికల అక్రమాలు, అవకతవకల్లో అత్యల్పంగా లద్దాక్, లక్షద్వీప్ ప్రాంతాలు నిలిచాయి.

## ప్రజారోగ్యానికి తూట్లు..
# కల్తీలో హైదరాబాద్ టాప్

**టి మీడియా, ఏప్రిల్ 15,హైదరాబాద్:**
మీ అందరికి ఒక ఛాలెంజ్ మీరు అంత సంపూర్ణమైన ఆరోగ్యంతో ఉన్నారు అని గుండెల మీద చేయి వేసుకుని చెప్పగలరా..? పైకి అంత బాగానే ఉన్నా, మీ ఒంటిలో అవయవాలు కల్తీ దాటికి ఎప్పుడో చిద్రమై ఉంటాయి..!అవును.. మీరు అవునన్నా కాదన్న ఇది కల్తీ లేని నిక్కాసైనా నిజం.. తినే తిండి నుండి పీల్చే గాలి వరకు ప్రతిదీకల్తీయే.. పాలు కల్తీ.. నూనే కల్తీ.. మందులు కల్తీ.. ఏ వస్తువును తీసుకున్నా హెల్త్..వెల్త్ రెండూ మటాషే.కలికాలంలో కల్తీకాలమ్ రాకెట్‌లా దూసుకెళ్తోంది. బియ్యం, మసాలాలు, చాక్లెట్స్ బిస్కెట్లు ఐస్ క్రీములు అంతకు ఎందుకు కూరల్లో వేసుకునే అల్లం పేస్ట్ నుంచి ఫేస్ కి వేసుకున్న ఫేస్ ప్యాక్ వరకు అన్ని అన్ని కల్తీలే%ొ% ప్రస్తుతం ఈ కల్తీ మహమ్మారి దేశవ్యాప్తంగా ఉన్నటువంటి మెట్రోపాలిటీ నగరాల్లో విపరీతంగా పెరిగిపోతుంది.. అయితే నగరంలో ఈ కల్తీ మహమ్మారి టాప్ ప్లేస్ లో ఉంది. ఎన్నో విషయాలలో టాప్ ప్లేస్ లో ఉన్న హైదరాబాద్ కల్తీ లో కూడా టాప్ ప్లేస్ ను సొంతం చేసుకుంది.ఎన్‌సీఆర్‌బీ నివేదిక ప్రకారం దేశంలోని 19 నగరాల్లో ఆహార కల్తీకి సంబంధించి 291 కేసులు నమోదు అయినట్లుగా తెలిసింది. వాటిలో 246 కేసులు హైదరాబాద్ ప్రాంతానికి చెందినవే అంటే తీవ్రత ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు. హైదరాబాద్ మహానగరంలో అల్లం వెల్లుల్లితో సహా పాలు, మామిడి కాయలు, కూల్ డ్రింక్స్, ఐస్ క్రీమ్స్, చాక్లెట్స్, నిత్యవసర వస్తువులు ఇలా కోకోలలుగా కల్తీ చేసే విక్రయిస్తున్నారు. అల్లం వెల్లుల్లి పేస్ట్ ని చెట్ల పేర్లతో ఏ మాత్రం అనుమానం రాకుండా పేస్టును తయారు చేస్తూ ఉంటే, చిన్నపిల్లలు ఎంతో ఇష్టంగా తినేటటువంటి ఐస్ క్రీమ్స్ చాక్లెట్స్ లలో కూడా నాణ్యత లేనటువంటి పదార్థాలను ఫుడ్ కలర్స్ ను వాడుతూ పిల్లల ప్రాణాలతో చల్లగాటమాడుతున్నారు.మరోవైపు వేసవికాలంలో వచ్చేటటువంటి మామిడి కాయలను సైతం మందును పెట్టి త్వరగా పండేలా చేస్తూ మార్కెట్లో విక్రయిస్తున్నారు. ఒకప్పుడు మే నెలలో రావలసినటువంటి మామిడి కాయలు ఇప్పుడు నగరంలో ఏప్రిల్ నెలలోనే మామిడి పండ్లు కనిపిస్తున్నాయి. దీంతో మార్కెట్లో మామిడి పండ్లను చూసి మే నెలలో రావలసినటువంటి పండ్లు ఇప్పుడే వచ్చాయి ఏంటి అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా వాటి ధరలు సైతం కిలో 400 రూపాయలు చెప్పడంతో షాక్ కి గురవుతున్నారు.ఇక కొన్ని హోటల్స్ రెస్టారెంట్లో బల్లులు, బొద్దింకలు సైతం తినే ఆహార పదార్థంలో రావడంతో కష్టమర్లు ఫుడ్ అధికారులకు ఫిర్యాదు చేసిన ఘటనలు సైతం హైదరాబాదులో ఎక్కువగానే నమోదు అయ్యాయి. కల్తీ ఆహార పదార్థాలు కోకొల్లలుగా పెరిగిపోవడంతో

పక్కా సమాచారం అందుకున్నటువంటి టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేస్తున్నప్పటికీ పుట్టగొడుగుల్లా పుట్టుకుని వస్తున్నారు కల్తీ రాయుళు ్లు. ఇప్పుడు ఎన్ సి ఆర్ బి ఇచ్చిన నివేదిక ప్రకారం తినే తిండి విషయంలో జాగ్రత్త వహించాలని సూచిస్తున్నారు వైద్యులు.కొన్నేళ్లుగా ఈ కల్తీ దందా నడుస్తోంది. ఎన్ని లక్షలమంది ప్రజలు ఈ కల్తీ వస్తువుల తీసుకుని అనారోగ్యం బారిన పడుతున్నారో తల్చుకుంటేనే భయం వేస్తోంది..





# ఇది బీజేపీ కస్టడీ
### కోర్టు ఆవరణలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు
### 23వరకు జ్యుడీషియల్ రిమాండ్

**టి మీడియా, ఏప్రిల్ 15, ఢిల్లీ :**
లిక్కర్ స్కాం కేసులో సీబీఐ కస్టడీ ముగియడంతో అధికారులు ఎమ్మెల్సీ కవితను సోమవారం ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపర్చారు. కవితను 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి పంపాలని కోర్టును సీబీఐ కోరింది. అయితే, న్యాయస్థానం తొమ్మిది రోజులు కవితకు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ అనుమతి ఇచ్చింది. ఈనెల 23వరకు కవిత జ్యుడీషియల్ కస్టడీలో ఉండనున్నారు. దీంతో మరోసారి అధికారులు కవితను తీహార్ జైలుకు తరలించనున్నారు. ఇదిలాఉంటే.. కోర్టులో హాజరుపర్చేందుకు తీసుకెళు ్తున్న క్రమంలో కోర్టు ఆవరణలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడే ప్రయత్నం చేశారు.. ఇది సీబీఐ కస్టడీ కాదు.. బీజేపీ కస్టడీ అన్నారు. బయట బీజేపీ వాళ్లు మాట్లాడిందే లోపల సీబీఐ వాళ్లు అడుగుతున్నారని చెప్పారు. రెండేండ్ల నుంచి అడిగిందే అడుగుతున్నారని, వాళ్లు కొత్తగా అడిగేందుకు ఏం లేదని కవిత తెలిపారు.ఢిల్లీ మద్యం పాలసీ మనీలాండరింగ్ కేసులో ఎమ్మెల్సీ కవితను గత నెల 16న ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈడీ కేసులో ఇప్పటికే కవిత తీహార్ జైలుకు వెళ్లారు. సీబీఐ అధికారులు తీహార్ జైలులోనే కవితను ఈనెల 11న అరెస్టు చేశారు. మూడు రోజుల కస్టడీ ముగిసిన అనంతరం సోమవారం ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో సీబీఐ అధికారులు కవితను హాజరుపర్చారు.



అయితే, కవిత విచారణకు సహకరించడం లేదు.. అడిగిన ప్రశ్నలకు సమాధానం దాటవేస్తున్నారంటూ సీబీఐ కోర్టుకు తెలిపింది. దర్యాప్తు పురోగతిని కోర్టుకు సీబీఐ అధికారులు వివరించారు. కవిత బయట ఉంటే దర్యాప్తును ప్రభావితం చేస్తారని, 14రోజులు జ్యుడీషియల్ కస్టడీకి పంపించాలని కోర్టును సీబీఐ కోరింది. అయితే, రౌస్ అవెన్యూ కోర్టు తొమ్మిది రోజులు (ఈనెల 23వరకు) కవితకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది.ఈడీ కేసులోకూడా ఏప్రిల్ 23 వరకు కవితకు జ్యుడీషియల్ కస్టడీ ఉంది. సీబీఐ కేసులో 14రోజులు అంటే రెండుసార్లు కోర్టుకు హాజరుపర్చాల్సి ఉంటుంది. ఈనెల 23వ తేదీ వరకు అయితే.. రెండు కేసులు ఒకేసారి విచారించవచ్చు అనేభావనలో కోర్టు సీబీఐ కేసులోనూ ఈనెల 23వరకు జ్యుడీషియల్ కస్టడీని విధించింది. దీంతో కవిత రెండు కేసుల్లో తీహార్ జైలుకు వెళ్లనున్నారు. ఈనెల 23వరకు తీహార్ జైలులోనే కవిత ఉండనున్నారు. అయితే, మనీల్యాండరింగ్ కేసులో కవితకు సంబంధించి రెగ్యులర్ బెయిల్ పిటీషన్ పై విచారణ జరగనుంది. కవితను జ్యుడీషియల్ కస్టడీకి పంపించాల్సిన అవసరం లేదని కవిత తరపున న్యాయవాదులు కోరినప్పటికీ.. కోర్టు వారి వాదనలను పరిగణలోకి తీసుకోలేదు.కవిత మధ్యంతర బెయిల్ పిటీషన్ ను ఇప్పటికే కోర్టు తిరస్కరించింది. దీంతో రెగ్యూలర్ బెయిల్ పిటీషన్ ను కవిత దాఖలు చేశారు. ఈనెల 20న ఆ పిటీషన్ పై విచారణ జరగాల్సి ఉంది.. కానీ, ముందస్తుగా విచారణ చేపట్టాలని కోర్టును కోరడంతో రేపు పిటీషన్ పై కోర్టు విచారణ జరపనుంది. రేపైనా కవితకు లిక్కర్ పాలసీ మనీలాండరింగ్ కేసులో ఊరట దక్కుతుందా లేదా అనేది వేచిచూడాల్సిందే. ఒకవేళ ఈడీ కేసులో ఊరట లభించినా సీబీఐ కేసులో కవిత జైల్లోనే ఉండాల్సిన పరిస్థితి ఉంటుంది.



# సర్వ సభ్య సమావేశం లో తాగు నీటి పై చర్చ

- పాల్గొన్న జడ్పీ చైర్మన్

**టీ మీడియా, ఏప్రిల్ 15, చిన్నంబావి:**
చిన్నంబావి మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీపీ సోమేశ్వరమ్మ, అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి, జడ్పిటిసి వెంకట్రామామ్మ,లు పాల్గొని మండలం లోని వివిధ గ్రామాల లో ఉన్న సమస్య ల పై ఆరా తీశారు.మండలం లో తాగు నీటి సమస్య అధికంగా ఉందని పలు గ్రామాల ఎంపీటీసీ లు తెలుపగా తాగు నీటి సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాల పై చర్చించారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ,జడ్పిటిసి, లా తో పాటు ఎంపీడీవో రమణా రావు, ఎంపీవో రామస్వామి, వివిధ గ్రామాల ఎంపీటీసీ,లు పంచాయితీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం

**టీ మీడియా, ఏప్రిల్ 15, వనపర్తి బ్యూరో :**
ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం నాడు స్థానిక సాయి తిరుమల ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహిస్తున్నట్లు టౌన్ ప్రెసిడెంట్ నల్గొండ శ్రీనివాసులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి హాజరవుతారని తెలిపారు. కావున మండల నాయకులు పదాధికారులు కార్యకర్తలు హాజరు కావాల్సిందిగా కోరారు.



# ఎన్నికల ప్రచారానికి సిద్ధం కావాలి

**టీ మీడియా, ఏప్రిల్ 15, వనపర్తి బ్యూరో :**
ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మాదిరెడ్డి జలంధర్ రెడ్డి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డిని పాలమూరులో అత్యధిక మెజారిటీ తో గెలిపించుకునే బాధ్యత మనపై ఉందని తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉన్న పథకాలను ప్రజలకు క్లుప్తంగా వివరించి భాజపా, బిఆర్ఎస్ అభ్యర్థులను చిత్తుకా ఓడించి కంచుకోటను బద్దలు కొట్టి తీరచాల్సిందేనని ముంచుకొస్తున్న ప్రళయాన్ని దీటుగా ఎదుర్కొని మన బలం ప్రజాబలం అని విపక్ష పార్టీలకు తెలియజేయాలని ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు ఎండి రహమతుల్లా, రైచూర్ పరమేష్, నల్గొండ శీను, తులసిరాజ్ యాదవ్, మొగిలి గంగాధర్ గౌడ్, అజ్మతుల్లా, గంగాధర్, సాయి రాఘవ, వెంకటేష్, అక్షర స్కూల్ నాగేష్, ఎస్టిడి శీను, తెలుగు అశోక్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి మెజార్టీతో మనం గెలవాలి

- అబద్ధాల కాంగ్రెస్‌కు గుణపాఠం నేర్పాలి
- ఎంపీ అభ్యర్థి నామ, ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్సీతాత మధు



**టీ మీడియా, ఏప్రిల్ 15,పాల్వంచ:**
ఒకసారి మోసపోయాం.. ఈ ఎన్నికల్లో అలా జరగకుండా జాగ్రత్త పడి, బీఆర్ఎస్ ఎంపీలను మంచి మెజార్టీతో గెలిపించు కోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్ల మెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు.పాల్వంచలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ ఫంక్షన్ హాలులో పార్టీ పట్టణ అధ్యక్షుడు రాజు గౌడ్ అధ్యక్షతన జరిగిన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో నామ మాట్లా డారు .ఎక్కడివారక్కడ బూత్ స్థాయిలో పనిచేసి తన గెలుపునకు కృషి చేయాల న్నారు .ప్రతి ఇంటికి వెళ్లి, ఓటర్లను కలిసి , కేసీఆర్ చేసిన అభివృద్ధి ని వివరించి, చైతన్య పరిచి , తన గెలుపున కుపనిచేయాలన్నారు .తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలన్నా, తెలంగాణ వాణి పార్లమెంట్లో వినిపించాలంటే ప్రస్తుత పరిస్థితుల్లో బీఆర్ఎస్ ఎంపీలు గెలవాల్సిన అవసరం ఉందని అన్నారు .ప్రజల ఆశీర్వాదంతో రెండు సార్లు పార్లమెంట్ లో అడుగుపెట్టి తెలంగాణ విభజన హక్కుల కోసం, ప్రాజెక్టులు ,నిధులు, ప్రజా సమస్యలపైన గళం వినిపించి, అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిందని చెప్పారు .భద్రాచలం - కొవ్వూరు రైలు రైల్వేలైన్ కోసం 120 లేఖలు రాశానని, వందలసార్లు మంత్రులు, ఉన్నతాధికారులు చుట్టూ తిరిగి సాధించడం జరిగిందనిగుర్తుచేశారు .జిల్లాలో 8 వేల కోట్ల రూపాయల విలువైన జాతీయ రహదారుల ను తీసుకురావడం జరిగిందని తెలిపారు .కెసిఆర్ ఆశీర్వదించి మీ వద్దకు పంపారని, రెట్టింపు ఉత్సాహంతో కష్టపడి పనిచేసి గెలిపించాలని కోరారు .కెసిఆర్ ప్రజా పాలన లో ,పదేళ్ళలో దేశంలో ఏ రాష్ట్రం లో జరగనటువంటి అభివృద్ధి పదేళ్లలో తెలంగాణను నెంబర్వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దడం జరిగిందని చెప్పారు బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, రైతు ,కార్మిక వర్గాల కోసం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని చెప్పారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు ఎన్నికల్లో తగిన గుణపాఠం నేర్పాలనితెలిపారు .పాల్వంచతో అనుబంధం ఉన్న తనకు ఈ ఎన్నికల్లో ఈసారి పాల్వంచ టౌన్, మండలం నుంచి భారీ మెజార్టీ రావాలని కోరారు. తనను గెలిపిస్తే కార్యకర్తలకు అండగా ఉండి ,తలెత్తుకొని ఉండేలా చేస్తానని తెలిపారు.

పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఏది ఏమైనా అందరం కష్టపడి నామ నాగేశ్వరరావు గారిని మంచి మెజార్టీతో గెలిపించు కోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని అన్నారు .మోసపూరిత వాగ్దానాల తో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలన్నారు.మచ్చలేని నాయకుడు నామను అత్యధిక మెజార్టీతో గెలిపించి, మళ్లీ పార్లమెంట్కు పంపించా లని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లా డుతూ ఈసారి నామను రెండు లక్షల మెజారిటీతో గెలిపించు కోవాలని అన్నారు. అలవికాని హామీలతో కాంగ్రెసు మోసం చేసిందని ,ప్రజలు నాలుక కరుచుకుని ,దిక్కు లేక విలవిలలాడుతున్నారని , కాంగ్రెస్ కు బుద్ధి చెప్పేందుకు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. కెసిఆర్ సింగరేణి ప్రైవేటీ కరణను అడ్డుకోవడంక జరిగిందని గుర్తు చేశారు. ఎందరు ఉన్నా అందర్నీ పక్కనపెట్టి తనకు బీసీ బిడ్డగా మళ్లీ రెండోసారి రాజ్యసభకు పంపించారని చెప్పారు.

నామను మళ్లీ గెలిపించి పార్లమెంటుకు పంపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు .రాష్ట్రంలోని తొమ్మిది ఎంపీ సీట్లలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలవబోతున్నారని, అందులో మొట్టమొదటిది ఖమ్మం సీటు అని రవిచంద్ర స్పష్టం చేశారు.

ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు ,ఎమ్మెల్సీ తాత మధు మాట్లాడుతూ రాష్ట్రంలోని తొమ్మిది ఎంపీ స్థానాలను బీఆర్ఎస్ గెలవబోతున్నట్లు సర్వేలు చెబుతున్నాయని ,మరో నాలుగు స్థానాల్లో ఢీ అంటే ఢీ గా పోటీ పడుతున్నామని చెప్పారు పోలింగ్ స్టేషన్ యూనిట్ గా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు .ప్రజల న్యాయనిర్ణేతలు అని, కాంగ్రెస్ కు తగిన గుణపాఠం నేర్పేందు కు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఈ నాలుగు నెలల కాలంలో ప్రజలకు చేసిందేమీ లేదని, ప్రజల్లో మార్పు వచ్చిందని, ప్రజల్లోకి వెళ్లి చైతన్యపరిచి నామ విజయానికి కృషి చేయాలన్నారు .సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని కెసిఆర్ సాధించి, దేశంలో నెంబర్వన్ రాష్ట్రం గా చేశారని, నాలుగు నెలల్లో సంక్షేమ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షోభం లోకి నెట్టిందని చెప్పారు.ఎక్కడికి వెళ్ళినా అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ కు జేజేలు కొడుతున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక సీట్లు గెలవడం ఖాయమని స్పష్టం చేశారు .నామాను గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని, గతంలో ఎంపీగా విభజన హామీలు, హక్కులు ,రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల గురించి కొట్లాడి సాధించారని తెలిపారు. నల్ల చట్టాలు తెస్తే కేంద్రం మెడలు వంచి వెనక్కి తీసుకునేలా చేశారని చెప్పారు. తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలంటే నామ లాంటి మహా నాయకుడు మళ్లీ గెలవాలని తాతా మధు పేర్కొన్నారు.

ఇంకా ఈ సమా వేశంలో తాళ్లూరి జీవన్, బరపటి వాసుదేవరావు,కిలారు నాగేశ్వరరావు, నాయుడు, సరస్వతి, గురవయ్య, రవి, మంజుల, శంకర్, వీరయ్య, శోభారాణి, నేజీ, విశ్వనాధం, శ్రీరామ్మూర్తి, కనకేశ్, ఆచార్యులు, ఖమ్మం జిల్లా మైనార్టీ నాయకులు ఖమర్, చిత్తారు సింహాద్రి యాదవ్, సరిపూడి గోపి, ఎంపీటీసీ లు, పట్టణ నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లోకి ఏపూరి సోమన్న

**టి మీడియా, ఏప్రిల్ 15, హైదరాబాద్:**
ఎంపీ ఎన్నికల వేళ తెలంగాణలో చేరికల రాజకీయం హాట్ హాట్ గా సాగుతోంది. బీఆర్ఎస్ కు చెందిన సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు కీలక నేతలు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరుతున్నారు. ఈ క్రమంలో తాజుగా ప్రముఖ గాయకుడు ఏపూరి సోమన్న టీఆర్ఎస్ కు షాకిచ్చారు. సోమవారం ఆయన టీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు.

హైదరాబాద్ లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఉస్మానియా విద్యార్థి నాయకుడిగా తన పాటలతో తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పని చేసిన ఏపూరి సోమన్న తెలంగాణ ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్ తో విభేదించి కాంగ్రెస్ లో చేరారు. ఆ తర్వాత షర్మిల రాకతో వైఎస్సార్ టీపీలో చేరారు. అక్కడ విభేదించి అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ లో చేరారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ఏర్పడిన తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆయన తిరిగిసొంత గూటికి చేరిపోయారు.

# బీజేపీకి షాక్.. హస్తం గూటికి కీలక నేత

- పులి మామిడి రాజు కమలం కి గుడ్ బై



**టి మీడియా, ఏప్రిల్ 15,సంగారెడ్డి :**
ఎంపీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మెదక్ పార్లమెంటు పరిధిలోని బీజేపీ పార్టీకి షాక్?లు తగులుతున్నాయి. పార్టీకి చెందిన కీలక నేతలు పార్టీని వీడి ఇతర పార్టీల్లోకి వెళ్తున్నారు. పార్టీని వీడవద్దని బీజేపీ నేతలు చేస్తున్న బుజ్జగింపులు అసలు వర్క్ అవుట్ కావడం లేదు. దేశ వ్యాప్తంగా బీజేపీ గెలవాలని విశ్వప్రయత్నం చేస్తుంది. మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్?లో బీజేపీ పార్టీకి గట్టి షాక్ తగిలింది. బీజేపీ పార్టీకి చెందిన కీలక నేత కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బీజేపీ పార్టీ నేతలు షాక్?కి గురైయ్యారు. సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్?గా ఉన్న పులి మామిడి రాజు కమలం పార్టీకి గుడ్ బై చెప్పి.. హస్తం గూటికి చేరారు. పులిమామిడి రాజు శనివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్?లోని సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డితో కలిసి వెళ్లిన పులి మామిడి రాజుకు కాంగ్రెస్ కండువా కప్పి సీఎం రేవంత్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.సంగారెడ్డి బీజేపీ పార్టీ ఇంచార్జ్?గా ఉన్న పులిమామిడి రాజు కాంగ్రెస్‌లో చేరడంతో సంగారెడ్డి సెగ్మెంట్‌తో పాటు జిల్లాలో కూడా బీజేపీపై తీవ్ర ప్రభావం పడుతుంది అని, ఆ పార్టీ వర్గాలు చెబుతు న్నాయి. మరో వైపు బీసీ సామాజిక వర్గంలోని ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి పులిమామిడి రాజు.. సంగారెడ్డిలో బీజేపీకి ముఖ్య నాయకుడిగా పేరుంది. రాజు ఆ పార్టీని వీడడం బీజేపీకి నష్టమే అని అంటున్నారు సీనియర్ లీడర్లు. పులిమామిడి రాజు బీజేపీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతారు అని ఎవరు ఉహించలేదంటున్నారు. ఇంత సడన్?గా ఆయన కాంగ్రెస్ పార్టీలో ఎందుకు చేరారు అనేది ఎవరికి అర్థం కావడం లేదు. పులిమామిడి రాజు సొంత ఊరు సంగారెడ్డి జిల్లా సదశివపేట శనివారం మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు ఉదయం సదశివపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదే రోజు పులిమామిడి రాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు ప్రచారంలో ఉన్న నేపథ్యంలో రాజు ఇంట్లోనే ఉదయం రఘునందన్ రావుకి టిఫిన్ ఏర్పాట్లు ఉన్నాయని బీజేపీ నేతలు రఘునందన్?కి చెప్పారు.రఘునందన్ ఉదయం ప్రచారం ముగించుకొని పులిమామిడి రాజు ఇంటికి బయలుదేరగా అప్పటికే పులిమామిడి రాజు అందుబాటులో లేరు. కట్ చేస్తే అదే రోజు మధ్యాహ్నం హైదరాబాద్ లో సీఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంపీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్?గా ఉన్న పులిమామిడి రాజు కాంగ్రెస్‌లో చేరడం అనేది బీజేపీ పార్టీకి పెద్ద షాక్ అనే చెప్పాలి. మొన్న జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే టికెట్ ఆశించిన రాజు.. ఆ పార్టీలో టికెట్ వచ్చే పరిస్థితి లేదు అని, బీజేపీ పార్టీలో చేరి సంగారెడ్డి నియోజకవర్గం నుండి బీజేపీ ఎమ్మెల్యేగా బరిలో నిలిచి ఓడిపోయారు. రాజుకు మొన్న జరిగిన ఎన్నికల్లో 25,000 ఓట్లు వచ్చాయి. గతంలో ఇక్కడ పోటీచేసిన అభ్యర్థులకు 16,000 ఓట్లు మాత్రమే వచ్చాయి. పులిమామిడి రాజు బీజేపీ పార్టీలో చేరినప్పటి నుండి సంగారెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా బీజేపీ క్యాడర్?లో కొత్త జోష్ కనిపిస్తోంది.

# ఆగిపోయిన అభివృద్ధిని కొనసాగించాలి

**టీ మీడియా, ఏప్రిల్ 15, వనపర్తి బ్యూరో :**
గత ఎనిమిది నెలలుగా ఆగిపోయిన అభివృద్ధిని కొనసాగించాలి. ఎమ్మెల్యే, కలెక్టర్ ఎందుకు ఈ ఉదాసీనత వెంటనే రోడ్డు వెడల్పు పనులు ప్రారంభించాలి. అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి జిల్లా తరపున విజ్ఞప్తి చేశారు. గత ఎనిమిది నెలలుగా ఆగిపోయిన పలు అభివృద్ధి పనులు వెంటనే కొనసాగించాలని పాత ప్రభుత్వం చేపట్టిన పలు పనులను ఎందుకు ఆపారని ఈ సందర్భంగా ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నది. రాజకీయాలలో ఎలక్షన్ వరకు మాత్రమే రాజకీయాలు చేయాలి. ఎలక్షన్ తర్వాత అభివృద్ధిపై దృష్టి పెట్టాలి కానీ వనపర్తి లో మాత్రం అన్ని పనులను ఆపేసి రాజకీయం మాత్రమే చేసుకుంటున్న వారికి అఖిలపక్ష ఐక్యవేదిక హెచ్చరిక చేస్తున్నది. సోమవారం చల్మారెడ్డి హాస్పిటల్ నుండి పాత యూకో బ్యాంక్ టర్నింగ్ వరకు గల రోడ్డు కు



ఇరువైపులా ఉన్న ప్రజలు ఐక్యవేదికను సంప్రదించగా ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్, సిపిఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ, ఎస్సీ మానితరింగ్ సభ్యులు నాగరాజు, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు ఖాదర్బాషా, మన రాష్ట్ర దళిత సంఘం నాయకులు గంధం సుమన్ వెళ్ళగా అక్కడే ఉన్న కౌన్సిలర్ బండారు కృష్ణ, ఇతర వార్డు ప్రజలు అందరూ రోడ్డు పక్కల మోటార్ సైకిల్ బండి పై కింద పడ్డ వారిని ఇంటికి తరలిస్తున్న దృశ్యం చూసి అక్కడికక్కడే అఖిలపక్ష ఐక్యవేదిక ఈ ఉద్యమ పోరాటం చేసింది. ఈ సందర్భంగా మూకుమ్మడిగా అందరూ వారం రోజులలో రోడ్డు వెడల్పు పనులు బైపాస్ రోడ్డు పనులు ప్రారంభించాలని, లేకపోతే చేయకుంటే జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇస్తూ, ఆపై అధికారులకు, హైదరాబాదులో ఉండే ముఖ్యమంత్రి కి, ప్రభుత్వ కార్యదర్శికి విన్నపాలు చేసుకోవాలని నిర్ణయించింది. కావున రేపటి నుండే రోడ్డు వెడల్పు పనులు ప్రారంభించాలని ఇవి కొత్త పన్నులు కావని దీనికి ఎలాంటి ఎలక్షన్ కోడ్ అడ్డు రాదని, కనుక ఎలాంటి ప్రకటనలు చేయకుండా పనులు ప్రారంభించాలని వేదిక కోరుతున్నది.రోడ్డు వెడల్పు పనులు ప్రారంభించ కుంటే రాబోవు ఎలక్షన్లలో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఐటీ వేదిక హెచ్చరించింది.



## నామినేషన్ల ప్రక్రియకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్.

**టీ మీడియా, ఏప్రిల్ 15, పెద్దపల్లి:**
నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి ఏసిపి జి.కృష్ణ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఎంట్రెన్స్ గేట్ నుంచి రిటర్నింగ్ అధికారి చాంబర్ వరకు చేయవలసిన భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందని, రిటర్నింగ్ అధికారి చాంబర్ ను సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు. నామినేషన్ సమయంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఉండేలా చర్యలు తీసుకోవాలని, సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి చాంబర్ నుండి 100 మీటర్ల పరిధిలో ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం బందోబస్తు ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ కృష్ణ, ఎస్.ఐ, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, పోలీసు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆనంద్ కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి ప్రచారం

**టీ మీడియా, ఏప్రిల్ 15, బొల్లారం :**
రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావ్ మద్దత్తుగా బొల్లారం మున్సిపల్ టౌన్ బీజేపీ అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని వినాయక నగర్ కాలనీలో రఘునందన్ రావ్ కు మద్దత్తు కోరుతూ ఇంటి ఇంటికి ప్రచారం చేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీజేపీ పార్టీకి ఓటు వేసి, మోది కి మద్దత్తు తెలుపలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు టీ. రవీందర్ రెడ్డి, నాయకులు మోహన్ రావ్, మోహిత్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రూ.కోటి 84 లక్షలు ఆదాయం

**టీ మీడియా, ఏప్రిల్ 15, మహానంది:**
మహానంది పుణ్యక్షేత్రానికి ఒక కోటి 84 లక్షల రూపాయల ఆదాయం ఈ ఏడాది వచ్చినట్లు ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023/ 2024 సంవత్సరంలో రూ. 21, 46 ,20, 209 ఆదాయం రాగా రూ. 19, 62, 19, 646 ఖర్చు అయినట్లు తెలిపారు. ఇవి అన్ని పోను ఒక కోటి 84 లక్షల రూపాయలు ఆదాయం మహానంది దేవస్థానానికి వచ్చినట్లు పేర్కొన్నారు. దేవస్థానం ఉద్యోగుల అందరి కృషి ఫలితంగానే ఈ ఆదాయం వచ్చిందని తెలిపారు.



## మహానందిలో విశ్వబ్రాహ్మణ వసతి గృహాల నిర్మాణం కొరకు భూమి పూజ

**టీ మీడియా, ఏప్రిల్ 15, మహానంది:**
మహానంది పుణ్యక్షేత్రం పరిసరాల్లో సోమవారం విశ్వ బ్రాహ్మణ సత్రం వద్ద కమిటీ వారి ఆధ్వర్యంలో నాలుగు అంతస్తుల వసతి గృహములు, అన్నదాన సత్రం, ఫంక్షన్ హాల్ నిర్మించుటకు భూమి పూజ కార్యక్రమం కమిటీ అధ్యక్షులు కే. లక్ష్మీనారాయణ దంపతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు నాలుగు కోట్ల వ్యయంతో మహానంది క్షేత్ర ఆలయానికి సమీపంలో, విశ్వబ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, నాలుగు అంతస్తుల వసతి గృహాలు, ఫంక్షన్ హాల్ నిర్మించుటకు కమిటీ వారు నిర్ణయించారని,ఈ నిర్మాణమునకు దాతలు సహకరించి, విరివిగా విరాళాలు అందజేయగలరని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కమిటీ అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

# ఓట్లకే కాదు ప్రచారానికి కూడా తమ ఊరికి రావద్దంటూ నిరసన

**టి మీడియా, ఏప్రిల్ 15,ప్రకాశం జిల్లా:**
ఆ రెండు ఊర్లు ఎన్నికలను బహిష్కరించాయి.. ఓట్ల కోసం తమ ఊర్లకు నేతలు రావద్దంటూ బ్యానర్లు కట్టి నిరసన వ్యక్తం చేస్తున్నారు గ్రామస్తులు. ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు, ఓట్లు అడిగేందుకు నాయకులు ఎవరు తమ ఊరికి రావద్దంటూ సందేశాన్ని ఇస్తున్నారు. ఎవరైనా కొత్తవారు గ్రామానికి వస్తే నినాదాలు చేస్తున్నారు. అసలెందుకు ఆ రెండు ఊర్లు ఎన్నికలను బహిష్కరించాయి. ఎందుకు నేతలెవరు మా ఊరికి రావద్దంటున్నారు. ఆ రెండు ఊర్ల ప్రజల నిరసన వెనుక కారణాలేంటి.ప్రకాశం జిల్లా చంద్రశేఖరాపురం (సియస్ పురం) మండలం దర్శి గుంట్ల , బొంతవారి పల్లి గ్రామస్థులు 2024 సార్వత్రిక ఎన్నికలను బహిష్కరించారు. ఆ రెండు గ్రామాల్లో స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటినా కూడా రోడ్డు సౌకర్యం కల్పించలేని పాలకులు ఎన్నికల సమయంలో మాత్రమే వస్తున్నారని నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆ రెండు గ్రామాలకు రోడ్డు సౌకర్యం దశాబ్దాలుగా కలగానే మిగిలింది. ఎన్నికల వేళ ఎన్నో మాయమాటలు చెప్పి ఆ తర్వాత తమ ఊరు వైపు కన్నెత్తి చూడటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రహదారులు ఏర్పాటు చేయాలి, లేకుంటే తమ ఊర్లోకి రావద్దు అని



ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఓట్లు అడిగేందుకు తమ గ్రామాలకు ఎవరు రావద్దంటూ నినాదాలు చేస్తున్నారు. నాయకులు మోసపూరిత మాటలు ఇకపై నమ్మే పరిస్థితిలో తాము లేమని చెబుతున్నారు. తాము చందాలు వేసుకుని రోడ్డుకు మట్టి తోలి బాగుచేసుకుంటే, పంచాయతీ పాలకులు మాత్రం బిల్లులు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని దర్శి గుంట్ల గ్రామానికి చెందిన ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎన్నికల సమయంలో నాయకులు వస్తారని, ఓట్లు వేయించుకొని గెలిచిన తర్వాత తమ గ్రామాల వైపు కన్నెత్తి కూడా చూడరని, ఇక తాము ఎందుకు ఓట్లు వేయాలంటూ ప్రశ్నిస్తున్నారు. దాదాపు 25 సంవత్సరాలుగా పాలకులకు తమ గ్రామాలకు రోడ్డు వేయాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోవడం లేదంటున్నారు. ఈ నేపథ్యంలో 2024 సార్వత్రిక ఎన్నికలను బహిష్కరించాలని దర్శిగుంట్ల, బొంతవారిపల్లి గ్రామాల ప్రజలు నిర్ణయించుకుని గ్రామాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకుని నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈసారైనా ఈ రెండు గ్రామాల ప్రజల దశాబ్దాల కల సాకారం అవుతుందని ఆశిద్దాం.

## పద్మశాలి కులస్తుల అభివృద్ధి కోసం కృషి చేస్తా

- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్
- పద్మశాలి సంఘం నాయకులకు కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, ఏప్రిల్ 15, గోదావరిఖని :**
పద్మశాలి కులస్తుల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు. సోమవారం స్థానిక మార్కండేయ కాలనీ లక్ష్మీ ప్రసన్న గార్డెన్ లో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ 8వ కాలనీ అధ్యక్షుడు, పద్మశాలీ జిల్లా సేవా సంఘం ఉపాధ్యక్షుడు గుండెటి రాజేష్ అధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పద్మశాలీ సేవా సంఘం, పోపా, మహిళా సంఘం, యువజన సంఘం ముఖ్య నాయకులకు ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ చేతుల మీదుగా కాంగ్రెస్



పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో పద్మశాలీ సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బండారు రాయమల్లు, బూర్ల దామోదర్,టిడిపి,బిఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు అనుమా రాజమల్లు,గుండేటి శంకర్, సిరిమల్ల జయరాములు, సిరిపురం మాణిక్యం, తాటికొండ రవీందర్, కానుగంటి నారాయణ, కన్నం ప్రభాకర్ లతో పాటు 200 మంది సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ పద్మశాలీ సేవా సంఘం అభివృద్ధి కోసం చూస్తానని,సేవా సంఘం పంక్షన్ హల్ పూర్తి నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు.ఈ ప్రాంతంలో పద్మశాలీ వ్యాపారస్తుల కోసం వారి అభివృద్ధి కోసం ప్రభుత్వ పరంగా అందిస్తానన్నారు. సోడాలు,పచ్చుళ్ళు సంఘం వారి జీవనోపాధి కోసం పథకాలు,ఇండ్లు లేని వారికి గృహలను అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలీ సేవా అధ్యక్ష,కార్యదర్శులు బందారి రాజమల్లు,బూర్ల దామోదర్, పోపా వడ్డేపల్లి దినేష్,మహిళా సంఘం మాటేటి మౌనిక, యువజన సంఘం మాటేటి సతీష్, వేణు,సంఘం,కాంగ్రెస్ నాయకులు వెంగల బాపు, దాసరి ఉమ,సాంబమూర్తి, కాంగ్రెస్ కార్పొరేటర్లు కొలిపాక సుజాత, మహంకాళి స్వామి, బొంతల రాజేష్,ముస్తఫా, నాయకులు పాతిపల్లి ఎల్లయ్య,ప్రకాష్,తిప్పారపు శ్రీనివాస్,గట్ల రమేష్ అనుమా సత్యనారాయణ, అదెపు రవి,దేవేనపల్లి చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థివంశీ
- గెలుపు కోసం కృషి చేయండి -మంత్రి దుద్దిళ్ల ,ఎమ్మెల్యే చింత కుంట

**టీ మీడియా, ఏప్రిల్ 15, పెద్దపల్లి :**
పట్టణ కేంద్రంలోని స్వరూప గార్డెన్స్ లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి నాయకుల, కార్యకర్తల సన్నాహక సమ్మేళన కార్యక్రమం సోమవారం జరిగింది.ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి .దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొని పెద్దపల్లి పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేలా గడ్డం వంశీ ని భారీ మెజారిటీతో గెలిపించేలా ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కష్టపడి పని చేయాలని దిశానిర్దేశం చేశారు.



**"పెద్ద పల్లిలో బి ఆర్ఎస్ పార్టీకి బారిషాక్."**
పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన పెద్దపల్లి జడ్పిటిసి బందారి రామ్మూర్తి, జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్, పెద్దపల్లి %ూూజూ% చైర్మన్ మాదిరెడ్డి నరసింహారెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ %ూూజూ% చైర్మన్ చదువు రామ్ చంద్రారెడ్డి తదితరులకు, కండువాలు కప్పి, కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి సమక్షంలో చేరారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి అయిన వంశీ గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని అలాగే రైతుల పంటల ఎండుతున్నాయని బి అర్ ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు చేయడం సమాజం కాదని అలాగే వర్షాకాలం అయిపోయిన తర్వాత కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి. కొత్త బిచ్చగాళ్ల లాగా బి అర్ ఎస్ నేతలు ప్రవర్తిస్తున్నారు.రైతుల పంట ను చివరి గింజ వరకు ఎలాంటి తరగు లేకుండా కొంటాం. సహజ వనరులను అమ్ముకొని దోచుకున్నారు,అధికారం లో ఉన్నపుడు , మానేరు వాగు నుండి ఇసుక ను గొంతులో ప్రాణం ఉండంగ అసరమైతే ఎమ్మెల్యే పదవులను వదులుకుంటాం తప్ప ఇసుకను తీయనివ్వం.ఎవరికి తలవచ్చును,ఇచ్చిన మాట కోసం కట్టుబడి ఉంటా. పత్తిపాక రిజర్వాయర్ కట్టి ఈ ప్రాంత చివరి ఆయకట్టు వరకు శాశ్వత పరిష్కారం చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లురి లక్ష్మణ్ కుమార్ ,మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ మరియు పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కి గట్టి ఎదురుదెబ్బ

- ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన మదన్ రెడ్డి
- నర్సాపూర్ నుంచి భారీ అనుచర గణంతో గాంధీభవన్ కు విచ్చేసిన మదన్ రెడ్డి
- మదన్ రెడ్డి కి కండువ కప్పిన ఏఐసిసి సెక్రెటరీ రోహిత్ చౌదరి

**టీ మీడియా, ఏప్రిల్ 15, నర్సాపూర్ :**
తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి గులాబీ పార్టీ బాస్ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు అత్యంత సన్నిహితుడైన నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత చిలుముల మదన్ రెడ్డి ఆ పార్టీని వీడారు. సోమవారం భారీ అనుచర ఘనంతో కలిసి మదన్ రెడ్డి గాంధీభవన్ కు చేరుకున్నారు. గాంధీభవన్ వెలుపల నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి రోహిత్ చౌదరి కండువ కప్పి మదన్ రెడ్డిని, ఎలక్షన్ రెడ్డి లను పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో ఈ ఎంపీ ఎన్నికల వేళ మెదక్ పార్లమెంటు పరిధిలో బీఆర్ఎస్ పార్టీకి ఊహించని విధంగా గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఐదు పర్యాయాలు నర్సాపూర్ శాసనసభ్యులుగా ఎన్నికైన మదన్ రెడ్డికి మెదక్



జిల్లాలో పట్టున్న లీడర్గా పేరుంది. ఈ పార్లమెంటు ఎన్నికలవేళ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి బీ ఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరడంతో ఆ పార్టీకి కోలుకోలేని ఎదురుదెబ్బ తగిలింది. ఇదిలాఉండగా మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి తరఫున నర్సాపూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి దాదాపు 2వేల మంది నాయకులు, కార్యకర్తలు కూడా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు, నర్సాపూర్ నియోజకవర్గ సీనియర్, బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## త్రాగు నీటి సమస్య తలెత్త కుండా చర్యలు

- ప్రత్యేక అధికారి సురేంద్ర మోహన్


**టీ మీడియా, ఏప్రిల్ 15,ఖమ్మంబ్యూరో :**
జిల్లాలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ఉభయ ఖమ్మం జిల్లాల త్రాగునీటి సరఫరా పర్యవేక్షణ ప్రత్యేక అధికారి, ప్రభుత్వ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్ తెలిపారు. సోమవారం ప్రభుత్వ కార్యదర్శి నగరపాలక సంస్థ పరిధిలోని దానవాయిగూడెం ఫిల్టర్ బ్రెడ్ వద్ద నీటి నిల్వను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పాలేరు జలాశయం నుంచి విడుదల చేసిన నీటిని త్రాగునీటి అవసరాల మేరకు వాడుకోవాలన్నారు. నీటిని వృధా కానివ్వకుండా చెక్ డ్యాం లో ఉన్న నీటిని సద్వినియోగపరచుకుంటూ నీటి కొరత ఏర్పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులతో ఆయన తెలిపారు. దానవాయిగూడెం చెక్ డ్యాం కి వచ్చిన నీటిని నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్ల ప్రజల అవసరాలకు అనుగుణంగా షెడ్యూల్ ప్రకారం ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. అనంతరం రామన్నపేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మౌళిక సదుపాయాలకల్పనను ఆయన పరిశీలించారు. పిల్లలతో మాట్లాడి వారి స్కూల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం శాంతినగర్ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా వసతుల కల్పన గురించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం లకారం ట్యాంక్ బండ్ వెళ్లి ఎస్-ఎస్ ట్యాంక్ లో నీటి నిల్వను పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రంజిత్ కుమార్, మునిసిపల్ ఈఈ కృష్ణ లాల్, అధికారులు తదితరులు ఉన్నారు.

## బీఫార్మసీ చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య

**టీ మీడియా, ఏప్రిల్ 15, సంగారెడ్డి జిల్లా :**
సదాశివపేట అరూర్ గ్రామంలో సోమవారం ఆత్మహత్య చేసుకున్నట్లు సదాశివపేట పోలీస్ ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్ తెలిపారు. ఆరూరు గ్రామానికి చెందిన మన్నే అశోక్ సదాశివపేటలో నివాసం ఉంటూ జీవనం సాగిస్తూ కూతురు శివానిని హైదరాబాదులో బి ఫార్మసీ చదివిస్తున్నాడని గత రెండు నెలలుగా కళాశాలకు వెళ్లకుండా ఇంట్లోనే మనస్థాపాన్ని గురై ఉంటుందని ఎలాంటి విషయాలు తెలపలేదని ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉదయం ఉరి



వేసుకుని ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని శివపరీక్ష నిమిత్తం పంపి దర్యాప్తు జరుగుతున్నట్లు సదాశివపేట పట్టణ ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్ తెలిపారు.



## తప్పిన ప్రమాదం

**టీ మీడియా, ఏప్రిల్ 15, మహానంది:**
మహానంది మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన రైతు దొమ్మరి తానంగి శ్రీనివాసులు జమాలయ స్వామి దర్గా సమీపంలో మొక్కజొన్న పంట సాగు చేస్తున్నాడు. సోమవారం ఉపాధి కూలీల పనుల కోసం, రహదారి పక్కన కాలువల్లో నిప్పు పెట్టారు. ఈ నిప్పు మంటలు ఎక్కువ అవ్వడంతో, రైతు వెంటనే అప్రమత్తమై తన మొక్కజొన్న పొలం కాలిపోతుందన్న భయంతో, నంద్యాల అగ్నిమాపక శాఖ వారికి సమాచారం అందించారు. వెంటనే వారు అక్కడికి చేరుకొని ఎగిసిపడుతున్న మంటలను అదుపు చేశారు.లేకుంటే రెండున్నర లక్షల రూపాయల నష్టం వాటిల్లేదని రైతు వాపోయాడు.